## ఎమ్మెల్యే ధర్మారెడ్డి హ్యాట్రిక్ సాధించడం ఖాయం

**సర్పంచ్‌ల ఫోరం జిల్లా అధ్యక్షుడు సాగర్‌రెడ్డి**

సంగెం : పరకాల ఎమ్మెల్యేగా చల్లా ధర్మారెడ్డి హ్యాట్రిక్ సాధించటం ఖాయమని సర్పంచుల ఫోరం జిల్లా అధ్యక్షుడు పులుగు సాగర్‌రెడ్డి అన్నారు. సంగెం మండలంలోని మొండ్రాయి, నల్లబెల్లి గ్రామాల్లో గురువారం నిర్వహించిన బీఆర్‌ఎస్ పార్టీ సమావేశంలో సాగర్‌రెడ్డి పాల్గొని మాట్లాడారు. వచ్చే ఎన్నికల్లో మూడోసారి అత్యధిక మెజార్టీతో చల్లా ధర్మారెడ్డిని గెలిపించుకో వాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచులు పత్తిపాక రమేశ్, ఎల్లస్వామి, మేరుగు వీరేశం, ఉండీల రాజు, కడ్దూరి మల్లికార్జున్, మేకల మొగిలి, కూస రాజు, మామిడాల శంకరయ్య, అనుముల యుగేందర్, దామెరుప్పుల రాజేశ్, నూనెల స్వామి పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న సాగర్‌రెడ్డి

## బీఆర్‌ఎస్ గెలుపునకు సైనికుల్లా పనిచేయాలి

**భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి**

శాయంపేట, అక్టోబర్ 19 : భూపాలపల్లి నియోజకవర్గంలో బీఆర్‌ఎస్ పార్టీని గెలిపించేందుకు ప్రతి కార్యకర్త కష్టపడి సైనికుల్లా పనిచేయాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. శాయంపేట మండల పెద్ద కోడెపాక సర్పంచ్ అబ్బు ప్రకాశ్‌రెడ్డి, బీఆర్‌ఎస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ గుర్రం అశోక్, పరకాల మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పోలెపల్లి శ్రీనివాస్‌రెడ్డి తదితరులు ఎమ్మెల్యే గండ్రను గురువారం క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాకప్పి సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర మాట్లాడుతూ ప్రతి కార్యకర్త క్షేత్ర స్థాయిలోకి వెళ్లి పార్టీని గెలిపించేందుకు కృషి చేయాలన్నారు. ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి ఓట్లు అడగాలని సూచించారు. ఈ సందర్భంగా నాయకులు ఎమ్మెల్యేగా గండ్రను మరోసారి గెలిపించుకుంటామన్నారు. కార్యక్రమంలో వసంతపూర్ సర్పంచ్ ముక్కెర అనూషాప్రేమ్‌సాగర్, పార్టీ నాయకులు ఇమ్మడిశెట్టి సదానందం తదితరులున్నారు.


ఎమ్మెల్యే గండ్రను మర్యాదపూర్వకంగా కలిసిన బీఆర్‌ఎస్ నాయకులు

## సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే ‘చల్లా’ను ఆశీర్వదించాలి

- ఎంపీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షుడు గండు రామకృష్ణ
- గ్రామాల్లో ముఖ్య కార్యకర్తలతో సమావేశం

దామెర, అక్టోబర్ 19 : గ్రామాలను అన్ని విధాలుగా అభివృద్ధి చేసిన సీఎం కేసీఆర్‌ను, ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డిని ప్రజలు మరోసారి భారీ మెజార్టీ ఇచ్చి ఆశీర్వదించి అసెంబ్లీకి పంపాలని బీఆర్‌ఎస్ దామెర మండల అధ్యక్షుడు, ఎంపీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షుడు గండు రామకృష్ణ అన్నారు. గురువారం మండలంలోని ల్యాదెళ్ల, సింగరాజుపల్లి, వెంకటాపురంలో బీఆర్‌ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశాలు జరిగాయి. ఈ సందర్భంగా గండు రామకృష్ణ హాజరై మాట్లాడుతూ గ్రామాల్లో ప్రజలకు కావాల్సిన తాగునీరు, విద్యుత్, రోడ్ల నిర్మాణంకోసం అనేక నిధులను తీసుకువచ్చి అభివృద్ధి చేసిన ఘనత ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డికే దక్కిందన్నారు. సీఎం కేసీఆర్ పాలనలో అర్హులకు పెన్షన్‌లు, రైతు బంధు, రైతు బీమా ఇచ్చామని, రాబోవు రోజుల్లో మహిళలకు నెలకు రూ.3వేలు, గ్యాస్ కేవలం రూ.400లకే అందజేస్తామన్నారు. ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డిని లక్ష మెజార్టీతో గెలిపించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. సమావేశాల్లో ఎంపీపీ కాగితాల శంకర్, వైస్ ఎంపీపీ జాకీర్‌అలీ, సర్పంచులు పున్నం రజితాసంపత్, కుక్క శ్రావణ్యాఅనిల్, రజిత, ఎంపీటీసీ సంగనబోయిన మౌనికాకిరణ్, మండల కో-ఆప్షన్ సభ్యులు అక్తర్, పీఏసీఎస్ డైరెక్టర్ గుండా చంద్రమోహన్, బీఆర్‌ఎస్ మండల ప్రధాన కార్యదర్శి ముదిగొండ కృష్ణమూర్తి, బీఆర్‌ఎస్ మండల యూత్ అధ్యక్షుడు మెంతు రాజు, గ్రామపార్టీ అధ్యక్షుడు బొనగాని రాజు, ఉప్పుల శివ, సంగాల శేఖర్, మాజీ ఎంపీటీసీ కమలాకర్ తదితరులు పాల్గొన్నారు.


దామెర : సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్‌ఎస్ నాయకులు

**‘చల్లా’ను భారీ మెజార్టీతో గెలిపించుకోవాలి**

ఆత్మకూరు : పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డిని మూడోసారి భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని మండల సమన్వయ కమిటీ సభ్యుడు, గూడెప్పాడ్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కాంతాల కేశవరెడ్డి పిలుపునిచ్చారు. గురువారం నాగయ్యపల్లి గ్రామంలో గురువారం నిర్వహించిన బీఆర్‌ఎస్ పార్టీ బూత్ కమిటీ సమావేశానికి కేశవరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ప్రతి కార్యకర్త 40రోజులపాటు నిరంతరాయంగా పని చేసి సీఎంగా కేసీఆర్, ఎమ్మెల్యేగా చల్లా ధర్మారెడ్డిని హ్యాట్రిక్ సాధించేందుకు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ మాదాసి రజితారమేశ్, మాజీ సర్పంచ్ ముల్క రాజు, గ్రామ అధ్యక్షుడు పోగుల సురేందర్, వార్డు సభ్యులు మాదాసి కృష్ణ, మాదాసి రవి, అప్పని శ్రీను, పోగుల రవీందర్, సీనియర్ బీఆర్‌ఎస్ నాయకులు కొన్నె ప్రభాకర్, గుండాల వీరన్న, మాదాసి సాంబయ్య, మాదాసి గడ్డం స్వామి, కిరణ్, మాదాసి రాజు, ఇందూరి బ్రహ్మయ్య, యూత్ నాయకులు పోగుల నాగరాజ్, మాదాసి రజనీకాంత్ పాల్గొన్నారు.


ఎన్నికైన బూత్ కమిటీ లిస్టును కేశవరెడ్డికి అందజేస్తున్న సభ్యులు

## ఎమ్మెల్యే చల్లాను కలిసిన నాయకులు

నడికూడ, అక్టోబర్ 19 : పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సీఎం కేసీఆర్ చేతుల మీదుగా మరోసారి బీ ఫామ్ అందుకున్న సందర్భంగా హనుమకొండలోని ఆయన నివాసంలో గురువారం బీఆర్‌ఎస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ పార్టీ నడికూడ మండల అధ్యక్షుడు దురిశెట్టి చంద్రమౌళి, రాష్ట్ర రజక సంఘం సమితి రాష్ట్ర చైర్మన్ అక్కరాజు శ్రీనివాస్, టూరిజం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సబ్బు రాజమౌళి, రైతు బంధు సమితి జిల్లా కో ఆర్డినేటర్ బొల్లె భిక్షపతి పాల్గొన్నారు.

## ఉద్యోగుల సంఘం ఉపాధ్యక్షుడిగా శశిధర్



ఆత్మకూరు, అక్టోబర్ 19 : హనుమకొండ జిల్లా తెలంగాణ పంచాయతీరాజ్ నాలుగవ తరగతి ఉద్యోగుల సంఘం ఉపాధ్యక్షుడిగా ఆత్మకూరు ఎంపీపీ కార్యాలయంలో అటెండర్‌గా విధులు నిర్వర్తిస్తున్న శశిధర్‌ను ఇటీవల జరిగిన ఎన్నికల్లో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికల పరిశీలకులు, రాష్ట్ర అధ్యక్షుడు వంటెపాక సోమేశ్, సహాయ ఎన్నికల అధికారి బొల్లం కుమారస్వామి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. శశిధర్ మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు.

## ‘డిజిటల్ పేమెంట్ల ద్వారా బిల్లులు చెల్లించాలి’

ఆత్మకూరు, అక్టోబర్ 19 : విద్యుత్ బిల్లులను వినియోగదారులు డిజిటల్ పేమెంట్ల ద్వారా చెల్లించొచ్చునని విద్యుత్ ఏఈ రవికుమార్ తెలిపారు. గురువారం మండల కేంద్రంతోపాటు చౌళ్లపల్లి గ్రామంలో వినియోగదారులకు విద్యుత్ అధికారులు అవగాహన కల్పించారు. రవికుమార్ మాట్లాడుతూ వినియోగదారులు విద్యుత్ బిల్లులను స్మార్ట్‌ఫోన్ ద్వారా డిజిటల్ పేమెంట్‌ను చేయొచ్చన్నారు. కార్యక్రమంలో సబ్ ఇంజినీర్ సందీప్, లైన్‌మెన్ రవి, విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎన్నికల కోడ్ ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు

**పరకాల ఏసీపీ కిశోర్‌కుమార్**

ఆత్మకూరు, అక్టోబర్ 19 : ఎన్నికల కోడ్‌ను ఎవరైనా ఉల్లంఘిస్తే శాఖాపరమైన చర్యలు తప్పవని పరకాల ఏసీపీ కిశోర్‌కుమార్ హెచ్చరించారు. నీరుకుళ్ల గ్రామంలో గురువారం ఆయన పోలింగ్ బూతులను పరిశీలించారు. అనంతరం రైతు వేదికలో అన్ని రాజకీయపార్టీలతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఏసీపీ కిశోర్‌కుమార్ మాట్లాడుతూ రాజకీయ నాయకులతోపాటు ప్రజలు ఎన్నికల నియమాలను పాటించాలన్నారు. ఓటర్లు ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా రాజ్యాంగం కల్పించిన తమ అమూల్యమైన ఓటును వినియోగించుకోవాలని సూచించారు. ఎవరైనా శాంతి భద్రతలకు విఘాతం కల్గిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో సీఐ రవిరాజు, సర్పంచ్ అర్షం బలరామ్, పంచాయతీ కార్యదర్శి జితేందర్, రాజకీయపార్టీల నాయకులు పాల్గొన్నారు.



నీరుకుళ్లలో పోలింగ్ బూత్‌లను పరిశీలిస్తున్న ఏసీపీ

## శాయంపేటలో సెంట్రల్ లైటింగ్ ప్రారంభం

శాయంపేట, అక్టోబర్ 19 : శాయంపేట మండల కేంద్రంలో గురువారం రాత్రి సెంట్రల్ లైటింగ్ ప్రారంభమైంది. శాయంపేట వాసుల చిరకాల వాంఛ నెరవేరడంతో సంబురపడ్డారు. శాయంపేట బస్టాండ్ సెం టర్‌లో సెంట్రల్ లైటింగ్‌కు గత నెలలో రూ.49.50లక్షలతో ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ గండ్ర జ్యోతిలు పనులకు శంకుస్థాపన చేశారు. ఈ క్రమంలో పనులు పూర్తి కావడంతో గురువారం రాత్రి సెంట్రల్ లైటింగ్‌ను ప్రారంభించారు. విద్యుత్ వెలుగులతో రూపురేఖలు మారిపోయాయి.


పోలీస్‌స్టేషన్ వద్ద వెలుగుతున్న సెంట్రల్ లైటింగ్

## కార్యకర్తల కుటుంబాలకు అండగా ఉంటా

**పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి**

ఖిలావరంగల్/పరకాల/సంగెం/నడికూడ, అక్టోబర్ 19 : పార్టీ కోసం పని చేస్తూ అకాల మరణం చెందిన కార్యకర్తల కుటుంబాలకు అండగా ఉంటామని పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. వివిధ కారణాలతో ఇటీవల మృతి చెందిన బాధిత కుటుంబాలను గురువారం ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి కలిసి పరామర్శించారు. మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. బాధిత కుటుంబాలకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు. గ్రేటర్ వరంగల్ 17వ డివిజన్ బొల్లికుంటలో వివిధ కారణాలతో మృతి చెందిన బీఆర్‌ఎస్ నాయకుడు పెరుమాండ్ల ఎల్లగౌడ్, బొజ్జం యాదగిరి కుటుంబాలను పరామర్శించారు. స్థానిక కార్పొరేటర్ గద్దె బాబు, తదితరులున్నారు. పరకాల పట్టణంలో ఇటీవల మృతి చెందిన బీఆర్‌ఎస్ పార్టీ 20వ వార్డు ప్రధాన కార్యదర్శి రేండ్ల సమ్మయ్య కుటుంబాన్ని ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పరామర్శించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ సోదా అనితారామకృష్ణ, బీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడు మడికొండ శ్రీను, కౌన్సిలర్లు మడికొండ సంపత్‌మమార్, దామెర మొగిలి, శనిగరపు రజిని, ఒంటేరు సారయ్య, బీఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు. సంగెం మండలంలోని ఆశాలపల్లి గ్రామ మాజీ సర్పంచ్ గాదె మురళి తల్లి గాదె జయలక్ష్మి, దండు రమాదేవి ఇటీవల మృతిచెందారు. మృతుల చిత్రపటానికి ఎమ్మెల్యే ధర్మారెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బాధిత కుటుంబాలను పరామర్శించారు. కార్యక్రమంలో నిమ్మగడ్డ వెంకటేశ్వర్‌రావు, జడ్పీటీసీ గూడ సుదర్శన్‌రెడ్డి, మండల బీఆర్‌ఎస్ పార్టీ అధ్యక్షుడు పసునూరి సారంగపాణి, వైస్‌ఎంపీపీ బుక్క మల్లయ్య, పూజారి గోవర్ధన్‌గౌడ్ పాల్గొన్నారు. నడికూడ మండలంలోని కంఠాత్మకూర్ గ్రామంలో వివిధ కారణాలతో ఇటీవల మృతి చెందిన సుదాటి రామారావు, తడక బాబురావు కుటుంబాలను ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి గురువారం పరామర్శించారు. వారి కుటుంబాలకు అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఆయన వెంట సర్పంచ్ రేకుల సతీశ్, బీఆర్‌ఎస్ నాయకులు భీముడి నాగిరెడ్డి పాల్గొన్నారు.


సమ్మయ్య చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి

## బీఆర్‌ఎస్ మండల జనరల్ సెక్రటరీగా రమేశ్

శాయంపేట, అక్టోబర్ 19 : మండలంలోని నేరేడుపల్లి గ్రామానికి చెందిన బొమ్మెన రమేశ్ బీఆర్‌ఎస్ పార్టీ మండల జనరల్ సెక్రటరీగా నియమితులయ్యారు. ఈ మేరకు గురువారం ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. భూపాలపల్లి క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ గండ్ర జ్యోతిల చేతులమీదుగా నియామక ఉత్తర్వులను రమేశ్ అందుకున్నారు. బొమ్మెన రమేశ్ మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, వరంగల్ జడ్పీ చైర్‌పర్సన్ గండ్ర జ్యోతిరెడ్డి, హనుమకొండ జిల్లా బీఆర్‌ఎస్ పార్టీ అధ్యక్షుడు దాస్యం వినయ్‌భాస్కర్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. బీఆర్‌ఎస్ పార్టీ హ్యాట్రిక్ విజయం సాధించే దిశగా పనిచేస్తానని అన్నారు. అలాగే తనకు సహకరించిన ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి, బీఆర్‌ఎస్ శాయంపేట మండల అధ్యక్షుడు గంగుల మనోహర్‌రెడ్డి, బీఆర్‌ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు ఆకుతోట సమ్మిరెడ్డి, మండల ప్రజాప్రతినిధులలకు ధన్యవాదాలు తెలిపారు.


రమేశ్‌ను అభినందిస్తున్న ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి